బీటీ రోడ్డు పనులు ప్రారంభం

చౌదరిగూడ, సెప్టెంబరు 17: అర్థంతరంగా నిలిచిన బీటీ రోడ్డు పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. లాల్‌పహాడ్ నుంచి చలివేంద్రంపల్లి వరకు గతంలో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టగా మధ్యలో పనులు నిలిచాయి. గ్రామస్తుల ఇబ్బందులు గుర్తించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించారు. కాంగ్రెస్ నాయకులు మంగళవారం పనులను ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని గ్రామస్తులు నాయకులను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజు, సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్ర సాధన ఘనత

అమరులదే

వారి త్యాగాలు వెలకట్టలేనివి

- నిజాం పాలనలో ప్రజలు అణిచివేతకు గురయ్యారు
- సెప్టెంబరు 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు
- స్వాతంత్రోద్యమ కాలంలో నగరంలోనే అన్ని ఉద్యమాలు ఊపిరి పోసుకున్నాయి
- స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు
- సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి
- కలెక్టరేట్‌లో అట్టహాసంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి
మాట్లాడుతున్న వేం నరేందర్‌రెడ్డి

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 17 : పత్యేక రాష్ట్ర సాధన ఘనత అమరులదేనని, త్యాగం వెలకట్టలేనివని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని తెలిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతోమంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారని.. వారి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందన్నారు.

దేశమంతా 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే ఉన్నారని తెలిపారు. నాడు దేశ వ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండగా మెజారిటీ సంస్థానాలు భారత దేశంలో విలీనమైనప్పటికీ.. జునాఘడ్, కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు ఇంకా విలీనం కాలేదన్నారు. హైదరాబాదు సంస్థానం 16 జిల్లాలతో తెలుగు, మరాఠీ, కన్నడ బాషల మిశ్రమ సంస్కృతులతో కూడిన సంస్థానంగా ఉందన్నారు. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుంది అని నైజాం రాజు ప్రకటించినప్పటికీ ఈ సంస్థానంలో భూస్వాములు, జమిందార్లు, జాగీర్‌దార్లు, దేశ్‌ముఖ్‌లు ప్రజలను నానా రకరకాలుగా వేధించారని చెప్పారు. స్వతంత్రోద్యమ కాలంలో హైదరాబాద్ నగరంలోనే అన్ని ఉద్యమాలు ఊపిరి పోసుకున్నా యని, రంగారెడ్డి జిల్లా నగరాన్ని ఆనుకొని ఉన్నందున ఈ ప్రాంతం నుండి ఎందరో ప్రముఖులు కొండా వెంకట రంగారెడ్డి, డా.మర్రి చెన్నారెడ్డి, కాటం లక్ష్మీ నారాయణ, శ్రీ గంగారాంతో పాటు మరెందరో స్వతంత్య ఉద్యమంతో పాటు నిజాం వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజలపై రజాకార్లు, జమిందార్ల దాడులు పెరిగిన నేపథ్యంలో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయబారం పంపినట్లు చెప్పారు. తమ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం రంగంలోకి దిగినట్లు చెప్పారు. దీనినే ఆపరేషన్ పోలో అని పిలిచారని, ఓ వైపు సాయుధ పోరాటం.. మరోవైపు భారత సైన్యం రంగంలోకి దిగడంతో, అప్పటి నిజాం భారత యూనియన్‌లో విలీనానికి అంగీకరించాడని చెప్పారు. 1948 సెప్టెంబరు 17న సాయంత్రం డెక్కన్ రేడియోలో ఇండియన్ యూనియన్‌లో చేరుతానని ప్రకటించారని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు.

నిజాం లొంగుబాటుతో..

నిజాం లొంగుబాటుతో హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో కలిపారని, తర్వాత 1951లో

- మిగతా 6వ పేజీలో..

వాగ్దానాలు ఒక్కోటి అమలు చేస్తున్నాం

ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించినట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాష్‌గౌడ్, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏవో. సునీల్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



విశ్వకర్మలు

పారిశ్రామిక రంగ ప్రగతికి తార్కాణం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శశాంక

- కలెక్టర్ శశాంక
- కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 17: దేశ పారిశ్రామిక రంగ ప్రగతికి తార్కాణం విశ్వకర్మ అని కలెక్టర్ శశాంక కొనియాడారు. కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వకర్మలు తమ వృత్తి నైపుణ్యాన్ని చూపుతారని అలాంటి వారికి మంచి ఆదరణ కల్పించేందుకు ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలు వారికి చేయూతను ఇస్తున్నాయన్నారు. అర్హులైన అన్ని కుల వృత్తులు చేతివృత్తుల వారు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, జిల్లా విశ్వకర్మ అధ్యక్షుడు వెంకటాచారి, విశ్వకర్మ సంఘాల నాయకులు కృష్ణ, కొండయ్య, అజయ్, సుధాకర్, వెంకటేశ్ అధికారులు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛతా హీ సేవ పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ శశాంక స్వచ్ఛతా హీ సేవా -2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జెడ్పీసీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, అటవీ శాఖ జిల్లా అధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆలయ భూములు అన్యాక్రాంతం!

- పలుకుబడితో కాజేసిన నాయకులు, పూజారులు
- పూజలు లేక శిథిలమవుతున్న ఆలయాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

7



బైబై.. గణేశా


యాచారంలో గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న యువకులు

విఘ్నాలను తొలగించే గణనాథుడు జయ జయ ధ్వానాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. అశేష భక్తజనావళితో నవరాత్రులు విశేష పూజలందుకున్న లంబోదరుడు మళ్లొచ్చే ఏడాది వస్తానంటూ భక్తులకు వీడ్కోలు పలికాడు. కోలాటాలు, మంగళ హారతులతో నిమజ్జనోత్సవానికి బయల్దేరిన గణనాథులను మహిళలు వాడవాడలా ఎదురేగి సాగనంపారు. భారీ ఏర్పాట్ల మధ్య శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. వివిధ ఉత్సవ సమితులు, సంఘాలు, సేవాసంస్థలు స్వాగత వేదికలు ఏర్పాటు చేసి గణనాథులకు స్వాగతం పలికి పూజాది కార్యక్రమాలు నిర్వహించాయి. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదే విధంగా గణనాథుడి చేతిలోని లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసేందుకు భక్తులు పోటీపడ్డారు. చేవెళ్ల రచ్చబండ వినాయకుడి లడ్డూ రూ.16.3 లక్షలకు చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి దక్కించుకున్నారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, సెప్టెంబరు 17


చేవెళ్ల పట్టణంలో భారీ ర్యాలీగా నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు





పాల బిల్లులను వెంటనే చెల్లించాలి

పాడి రైతులను గోస పెడుతున్న ప్రభుత్వం

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా

ఆమనగల్లు, సెప్టెంబరు 17: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధాపత్యానాయక్ ఆరోపించారు. పాడి రైతులకు నెలల తరబడి బిల్లులు చెల్లించకుండ వారిని ఆవేదనకు గురి చేస్తుందని ఆమె మండిపడ్డారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ 15 రోజులకు ఓసారి పాడి రైతులకు బిల్లులు చెల్లించేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సకాలంలో బిల్లులు చెల్లించకుండ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. విజయ పాడి డెయిరీ రైతులకు మూడు నెలల కాలంగా పాల బిల్లులు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం ఆ మనగల్లు బస్టాండ్ ఎదుట పాడి రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్ల తెలిపారు. ఈ ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. సమావేశంలో నాయకులు గుత్తిబాలస్వామి, ఎంగిలిరఘు, సరిత, పంతునాయక్, చుక్కనిరంజన్‌గౌడ్, రమేష్‌నాయక్, వెంకటేష్, సురేందర్‌రెడ్డి, గణేశ్ తదితరులున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న అనురాధాపత్యానాయక్

క్రీడారంగ అభివృద్ధికి కృషి చేయాలి



శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్, సెప్టెంబరు 17: బాల్ బ్యాండ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు అభినందించారు. మంగళవారం ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలమాలలు, శాలువాలతో శ్రీకాంత్ రెడ్డిని సత్కరించారు. కల్వకుర్తి నియోజకవర్గం క్రీడారంగంలో అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రతి ఒక్కరూ చేయూతనందించి ప్రోత్సహించాలని కోరారు. ప్రతీ మండల కేంద్రంలో బాల్ బ్యాడ్మింటన్ స్టేడియాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని శ్రీకాంత్‌రెడ్డికి వారు సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, కడ్తాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యనాయక్, వెల్దండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల పర్వత్ రెడ్డి , మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, పుల్లయ్య, ప్రసాద్‌గౌడ్, బాల్‌రాజ్, మల్లేశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES THRO GANESH BHARI 9296509333,9299992173

ఈ నెల 20న బ్రహ్మాండమైన విడుదల



MG MOVIES 9989522999

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి

ఈ నెల 20న బ్రహ్మాండమైన విడుదల
హీరో విశ్వంత్ (కేరింత ఫేమ్) నటించిన 'మ్యూజికల్ లవ్‌స్టోరీ'



సప్తగిరి 70ఎంఎం- ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
RELEASING BY SAHASRA ENTERTAINMENTS
THRO PARAM JYOTHI FILMS 9848028739,9299999549

ఈ నెల 20న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్
NTR CINEMAS 9030161717

ఈ నెల 20న బ్రహ్మాండమైన విడుదల



SRI VIJAYA FILMS

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
NTR CINEMAS 9030161717




MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 2.00,9.00
GLOBAL CINEMAS RELEASE



రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | తారకరామ 70ఎంఎం - కాచిగూడ
ఇంద్ర వెంకటరమణ - కాచిగూడ | రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ | లక్ష్మి క.మం 70ఎంఎం - అల్వాల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

3వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మాకొద్దీ పురపాలన

- ఆందోళనలో ఆరు గ్రామాల ప్రజలు
- ఉపాధి లేక అభివృద్ధి కాదని ఆవేదన
- మళ్లీ పంచాయతీలుగా మార్చాలని కలెక్టర్‌కు వినతి

వికారాబాద్, సెప్టెంబరు 17 : ఐదేళ్ల క్రితం వికారాబాద్ పట్టణ విస్తరణలో భాగంగా 28 వార్డులను 34కు పెంచారు. అందులో భాగంగానే ఆరు గ్రామ పంచాయతీలను వికారాబాద్ మున్సిపాలిటీలో కలిపారు. అయితే ఇప్పుడు ఆ గ్రామాల ప్రజలు ఈ పురపాలన తమకొద్దంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పంచాయతీలుగా మార్చాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వికారాబాద్ జిల్లా కేంద్రం కావడంతో పట్టణాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో 28 వార్డులుగా ఉన్న వికారాబాద్‌లోకి బూర్గుపల్లి, మద్గుల్ చిట్టంపల్లి, ధన్నారం, గిరిగేట్‌పల్లి, కొంపల్లి, గుడుపల్లి గ్రామాలను కలుపుతూ వార్డుల సంఖ్యను పెంచారు. అక్కడ ఎన్నికలు సైతం నిర్వహించి కౌన్సిలర్లను ఎన్నుకున్నారు. ఈ గ్రామాల్లో 75 శాతానికి పైగానే వ్యవసాయం మీద ఆధార పడి జీవించేవారున్నారు. గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిత్యం పని దొరికేది. అయితే ఆ గ్రామాలు బల్దియాలో ఉండడంతో ఉపాధి హామీ పనికి దూరమయ్యారు. కాగా, ఆ గ్రామాలు అభివృద్ధికి కూడా నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వల సమస్యతో పాటు లైటింగ్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికితోడు అదనపు ట్యాక్స్‌లు ఆ గ్రామస్తులకు సమస్యగా మారింది. దీంతో తమ గ్రామాలను ఎలాగైనా మళ్లీ పంచాయతీలుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్పీకర్ ప్రసాద్‌కుమార్ దృష్టికి..

ఈ సమస్యపై ఆయా గ్రామల ఇప్పటికే కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి సమస్యను విన్నవించి వినతి పత్రాలు అందజేశారు. అదే విధంగా శాసనసభ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్‌ను కలిసి సమస్యను విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఎలాగైనా తమ గ్రామాలను మున్సిపాలిటీ నుంచి విముక్తి కల్పించి పూర్వ స్థితి కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



బూర్గుపల్లి గ్రామ ముఖ చిత్రం

ఇప్పటివరకు అభివృద్ధి శూన్యం



మా గ్రామంలో ఏ అభివృద్ధి జరగడం లేదు. పంచాయతీగా ఉన్నప్పుడే బాగుండే. ఉపాధి దొరకడం లేదు. అయినా ఎక్కువ మొత్తంలో ట్యాక్స్‌లు చెల్లించాల్సి వస్తోంది. అధికారులు, నాయకులు స్పందించి మా గ్రామాన్ని మళ్లీ పంచాయతీగా మార్చాలి.

- అనసూజ, బూర్గుపల్లి

ఇంకా వెనకబడిపోతున్నాం



పంచాయతీగా ఉన్నపుడు ఉపాధి హామీ పనులకు వెళ్లే వాళ్లం. ఇప్పుడు మున్సిపాలిటీలో కలవడంతో ఉపాధి హామీ పనులకు దూరమయ్యాం. ఇతర పనులు చేసుకుందామన్నా అవకాశాలు లేవు. దీంతో మా గ్రామాలు ఇంకా వెనుకబడిపోతున్నాయి.

- చిగుర్ల రాములు, గుడుపల్లి

అభిప్రాయ సేకరణ కూడా జరగలేదు



గ్రామాలను మున్సిపాలిటీలో కలిపే విషయంలో ప్రజల అభిప్రాయం తీసుకోలేదు. పూర్తిగా వ్యవసాయ ఆధారిత గ్రామాలను మునిసిపల్‌లో కలిపారు. టేకులగడ్డ తండా 14 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది దాన్ని కూడా చేర్చారు. వార్డుకు ముగ్గురు చొప్పున పారిశుధ్య కార్మికులు కేటాయించారు. ప్రత్యేక నిధులన్నారు అవి కూడా ఏం లేవు. దీంతో అభివృద్ధి కుంటుపడుతోంది.

- గోపాల్, కౌన్సిలర్, మద్గుల్ చిట్టంపల్లి

త్వరలో మహానగరంగా 'మహేశ్వరం'

మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



వేం నరేందర్‌రెడ్డితో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబరు 17 : మహేశ్వరం త్వరలోనే మహానగరంగా అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్లార్) అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేఎల్లార్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీ పనులకు త్వరలో శ్రీకారం చుట్టడంతో పాటు మహేశ్వరం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ప్రభుత్వ పెద్దలు అంగీకరించారని తెలిపారు. ఫోర్త్ సిటీలో విద్య, వైద్యం, మెట్రో, రహదారుల అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డికి తగిన ప్రణాళికలు అందజేశామన్నారు. అదే విధంగా మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మారిస్తే అభివృద్ధి మరింత పరుగులు పెట్టడంతో పాటు భూముల ధరలు పెరుగుతాయన్నారు. ఇక నుంచి ఒక్క మహేశ్వరం నియోజకవర్గమే కాకుండా రంగారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల విద్యార్థులకు మంచి విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న అధికారులు



అక్రమ నిర్మాణానికి డంప్ చేసిన రాళ్లు, కంకర

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 17 : మండలంలోని డబిల్‌పూర్ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 112 పార్ట్, 113 పార్ట్‌లో నిబంధనలకు విరుద్ధంగా 29 ప్లాట్లతో తయారు చేసిన అక్రమ లేఅవుట్లో చేపడుతున్న నిర్మాణాలను స్థానిక పంచాయతీ సిబ్బంది మంగళవారం అడ్డుకున్నారు. ప్లాట్ల క్రయ విక్రయాల్లో రియల్టర్లు చేస్తున్న మోసాల పట్ల 'సక్రమం పేరుతో అక్రమం' అనే శీర్షికను ఇటీవల ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రచురించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న స్థానికులు గ్రామ పంచాయతి అధికారులకు ఫిర్యాదు చేశారు దీంతో సిబ్బంది ప్లాట్ల వద్దకు చేరుకుని పనులను అడ్డుకున్నారు. కాగా పనులను అడ్డుకుంటున్న సిబ్బందితో నిర్మాణాలు చేపడుతున్న ప్లాట్ల యజమానులకు వాగ్వాదం జరిగింది. నిర్మాణం చేస్తే కూల్చి వేస్తామని హెచ్చరించటంతో పనులు నిలిపివేసినట్లు పంచాయతీ సిబ్బంది తెలిపారు. డబిల్‌పూర్ కార్యదర్శి ఉమా దేవి మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుండగా అడ్డుకున్నామన్నారు.

ఆలయ భూములు అన్యాక్రాంతం

గతంలోనే కాజేసిన నాయకులు, పూజారులు

పూజలు లేక శిథిలమవుతున్న ఆలయాలు

పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు



శిథిలావస్థకు చేరిన నందివనపర్తి శివాలయం

యాచారం, సెప్టెంబరు 17: ఒకనాడు దూపదీపాలు, భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు నేడు కనీస పూజలకు నోచుకోని పరిస్థితి నెలకొంది. దేవుడి మాన్యాలుగా ఉన్న భూములను పలుకుబడి గల నాయకులు, పూజారులు తమ పరపతితో వారి సొంతం చేసుకున్నారు. ఈ భూములను చాలా వరకు నాయకులే సొంత చేసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాంతో నేడు ఆలయాలకు ఎటువంటి ఆదాయం లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. పలుచోట్ల పూజారులకు ఆలయ భూములపై హక్కులు కల్పించడంతో దేవుడి మాన్యాలు అన్యాక్రాంతమయ్యాయి. యాచారం మండలం నందివనపర్తిలోని శివాలయానికి కొంత భూమి ఉండేది. ఆభూమి పరులపరం కావడంతో ఆ ఆలయాన్ని పట్టించునే నాథుడే కరువయ్యాడు. దీంతో ఆలయం పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. ఏటా మహా శివరాత్రికి కొందరు గ్రామస్తులు సొంత డబ్బుతో సున్నం వేయించి పూజలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి సొంత నిధులతో ఆలయానికి ప్రహరీని నిర్మించారు. కార్తీక మాసంలో సూర్యకిరణాలు శివలింగంపై పడతాయని ఆ సమయంలో స్వామి వారిని దర్శించుకుంటే భక్తుల కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం.

నిత్య పూజలు కరువు

ధర్మన్నగూడలోని ఆంజనేయ స్వామి ఆలయానికున్న భూమిని కొందరు పలుకుబడి గల నాయకులు కాజేశారనే విమర్శలు వినిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు భక్తులు సొంత నిధులతో ఆలయనికి స్లాబ్ వేయించారు. కాని గోడలు నిర్మించడానికి భక్తులు ముందుకు రాకపోవడంతో అది కూడా పాడవుతోంది. చిన్నతూండ్ల వేణుగోపాల స్వామి ఆలయ భూమి కూడా అన్యాక్రాంతమైందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. నేడు ఆలయంలో పూజలు చేయకపోవడంతో పాటు ఆలయాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. మేడిపల్లిలో లక్ష్మీనరసింహా స్వామి వారి ఆలయం గ్రామానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో గుట్టపై ఉంది. గతంలో ఆలయంలో నిత్యం పూజలు జరిగేవి. నేడు పూజలు చేసే వారు కరువయ్యారు. దాంతో ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయానికి దగ్గరలో పురాతనమైన శ్రీపబ్బతిఆంజనేయ స్వామి భారీ బండరాయిపై వెలిశారు. గున్‌గల్‌లోని శివాలయంలో పూజలు లేక ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. మహా శివరాత్రికి కొందరు భక్తులు సొంత నిధులతో రంగులు వేయించి స్వామి వారికి పూజలు చేస్తుంటారు. తాటిపర్తి ఆంజనేయ స్వామి ఆలయానికి 5 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని గ్రామస్తులు సాగు చేసుకుంటున్నారు. ప్రతి ఏటా శ్రీరామ నవమికి కొంత డబ్బు పూజారికి ఇస్తుంటారు. ఆ డబ్బుతో ఆలయంలో పూజారి తరచూ పూజలు చేస్తున్నారు. కాని ఈ భూమి తమదేనని కొందరు రైతులు పట్టా చేయించుకునేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం.

ఆలయ భూములను కాపాడాలి



చిన్నతుండ్ల వేణుగోపాలస్వామి భూమి నేడు కనుమరుగైంది. రెవెన్యూ అధికారులు పాత రికార్డులు పరిశీలన చేసి భూమిని ఆలయానికి చెందెలా చర్యలు తీసుకోవాలి. కొందరు ఆ భూమిని విక్రయించడంతో ఆలయానికి ఆదాయం లేకుండా పోయింది. దీంతో పూజలు జరగక ఆలయం శిథిలావస్థకు చేరింది. ధర్మన్నగూడ ఆంజనేయస్వామి మాన్యం కూడా అన్యాక్రాంతమైంది. అధికారులు విచారణ చేసి ఆలయాల భూములను కాపాడాలి.

-నాగటి బుగ్గరాములు, రైతు చిన్నతూండ్ల

వైభవంగా అనంతపద్మనాభస్వామి చతుర్థి



హోమం నిర్వహిస్తున్న భక్తులు

కొత్తూర్, సెప్టెంబర్ 17: మండల పరిధిలోని పెంజర్ల గ్రామ శివారులో వెలసిన శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో స్వామివారి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం అనంత చతుర్థి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు పాల్గొని అనంత చతుర్థి వ్రతాలు, కోటి దీపార్చనలతో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా పాలకమండలి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బెజవాడ అనితారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులకు అవసరం మేరకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతీ శనివారం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

పాఠశాలలో చెట్ల నరికివేతపై విచారణ



వివరాలు సేకరిస్తున్న అధికారులు

తాండూరు రూరల్, సెప్టెంబర్ 17 : మండలంలోని దస్తగిరిపేట్ పాఠశాలలోని చెట్ల నరికివేతపై విద్య, అటవీ శాఖ అధికారులు మంగళవారం విచారణ జరిపారు. ముందుగా మండల విద్యాధికారి వెంకటయ్య హెచ్‌ఎం సుభాష్‌తో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. అయితే కోతుల బెడదతో పాటు దోమలు, ఈగలు, చిన్నచిన్న పురుగులు వస్తుండటంతో అటవీ శాఖ అధికారుల అనుమతితోనే చెట్లు నరికామన్నారు. వాటి ద్వారా రూ.13 వేల ఆదాయం వచ్చిందని, ఆ డబ్బును స్కూల్ అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. తాండూరు అటవీ రేంజ్ అధికారి రాజేందర్ ఆదేశాల మేరకు తాండూరు అటవీ శాఖ సెక్షన్ అధికారి పీర్యానాయక్ తన బృందంతో పాఠశాలను సందర్శించి సమగ్ర వివరాలు సేకరించారు. పాఠశాల ఆవరణలో మొత్తం చెట్లు ఎన్ని ఉన్నాయి? ఎన్ని నరికారు? అనుమతి తీసుకున్న చెట్లే నరికారా? ఇతర చెట్లు ఏమైనా నరికారా? అనే సమగ్ర వివరాలను ప్రధానోపాధ్యాయుడు ద్వారా సేకరించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని విద్యాధికారి వెంకటయ్య, సెక్షన్ అధికారి పీర్యానాయక్‌లు పేర్కొన్నారు. అంతకుముందు పాఠశాలలో అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్డె శ్రీనివాస్‌తోపాటు మరికొందరు పాఠశాలను సందర్శించి చెట్లు నరకడంపై ప్రధానోపాధ్యాయునితో మాట్లాడారు. ఇప్పటికైనా నరికిన చెట్ల స్థానంలో కొత్తవినాటేలా చర్యలు చేపట్టాలన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం



మహిళలకు గ్యాస్ సబ్సిడీ ప్రొసిడింగ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, సెప్టెంబర్ 17 : కరన్‌కోట్ గ్రామంలో ఇళ్లు లేనివారందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత ఎమ్మెల్యేగా తాను తీసుకుంటున్నానని బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రజాపాలనలో భాగంగా కరన్‌కోట్ గ్రామాన్ని సందర్శించారు. మాజీ ఎంపీపీ శరణుబసప్ప, తుపాకుల బసప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే 955 మందికి రూ.500లకే గ్యాస్ సబ్సిడీకి అర్హులుగా తేలారని, వారందరికీ ప్రొసిడింగ్స్ కాపీ అందించామన్నారు. ఇళ్లు లేనివారందరికీ స్థలాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు ఎస్.రవీందర్‌గౌడ్, దారాసింగ్, మండల ఇన్‌చార్జి పంచాయతీ అధికారి ఆనంద్‌రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

పట్టణ పారిశుధ్యం కోసం పాటుపడదాం

ప్రతిజ్ఞ చేసిన ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు

షాద్‌నగర్‌అర్బన్, సెప్టెంబర్ 17: షాద్‌నగర్ పట్టణ పారిశుధ్యం, పచ్చదనం కోసం పాటుపడతానని ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు ప్రతిజ్ఞ చేశారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటిలో జాతీయ జెండావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ ఛైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్లు, పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. వారందరిచేత మున్సిపల్ కమిషనర్ వెంకన్న పట్టణ పారిశుధ్యం, పచ్చదనంపై ప్రతిజ్ఞ చేయించారు. ఇంటితో పాటు ఇంటి పరిసరాలు, పట్టణ రోడ్లు పరిశుభ్రంగా ఉండడానికి తన వంతు కృషి చేస్తానని, తడి చెత్త, పొడి చెత్తతో పాటు ప్రామాదకరమైన వస్తువులను వేరు చేసి, పట్టణ పారిశుధ్యానికి పాటుపడుతానని ప్రతిజ్ఞ చేశారు. షాద్‌నగర్‌ను చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ప్రతి ఒక్కరూ ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

తెలంగాణ తల్లి పేరుతో బీఆర్ఎస్ కుట్ర



మాట్లాడుతున్న అనిల్‌గౌడ్

ఆమనగల్లు, సెప్టెంబరు 17: పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని యువజన కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు అనిల్ గౌడ్ ప్రశ్నించారు. సచివాలయ ఆవరణలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడితే కేటీఆర్ తొలగిస్తామనడం వారి అహంకారం, అవివేకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అనిల్ గౌడ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్ల అధికారం అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ను తోడేళ్లలా దోచుకుతిన్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులకు తెలంగాణ అనేక పదాన్ని కూడ ఉచ్చరించే అర్హత లేదన్నారు. ప్రజలు తిరస్కరించిన బీఆర్ఎస్ నాయకుల్లో మార్పు రాలేదని పేర్కొన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను రాజేసి మళ్లీ రాజకీయ లబ్ధిపొందేందుకు బీఆర్ఎస్ యత్నిస్తుందని మండిపడ్డారు. గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణత్యాగాలు, పదవుల త్యాగాలు చేసిందని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ సాంకేతిక రంగంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ఆయన గుర్తు చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కౌశిక్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

కడ్తాల్, సెప్టెంబరు 17 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కడ్తాల్ మండలం చల్లంపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ సందర్శించి విద్యుత్ సరఫరాపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ మూలంగా బోర్‌మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడంతో పాటు అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రధాన రహదారి నుంచి చెల్లంపల్లికి నూతనంగా నిర్మిస్తున్న బీటీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులనుపరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.19.5 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. చల్లంపల్లి బీఎంసీ కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించి పాడి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ ప్రియారమేష్, నాయకులు కొమరయ్య, రాజేందర్‌యాదవ్, సాయిలు తదితరులు ఉన్నారు.



మూడు రోజుల క్రితం అలుగు పారుతున్న చెక్‌డ్యాం



నేడు ఖాళీగా దర్శనమిస్తున్న వాగు

మొన్న కళకళ.. నేడు వెలవెల


చెక్‌డ్యాం తూము లేక నీరు వృథా

మూడు రోజుల్లో జుంటివాగు ఖాళీ

బషీరాబాద్, సెప్టెంబర్ 17: ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు మూడు రోజుల ముందు నీటితో కళకళలాడిన బషీరాబాద్ జుంటివాగు ఒక్కసారిగా ఖాళీ అయి వెలవెలబోతోంది. ఈ చెక్‌డ్యాంకు తూము లేకపోవడంతో పాటు సైడ్ వింగ్‌వాల్ కూలిపోవడంతో వరద నీరంతా ఎప్పటికప్పుడూ వృథా కిందకు వెళ్లిపోయింది. ఈ జుంటివాగు వర్షకాలం సీజన్‌లో చెక్‌డ్యాం ఎగువ భాగం నీటితో కళకళలాడేదని, ఐదారు ఏళ్లుగా ఆ పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

జుంటివాగు దుస్థితిని పట్టించుకోకపోవడంతో నిండు వర్షకాలంలో ఖాళీగా మారడాన్ని స్థానిక రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. చెక్‌డ్యాంను ఇలాగే వదిలేస్తే ఆనావాళ్లు లేకుండాపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి జుంటివాగు చెక్‌డ్యాంను మర్మతు చేసి నీటి వృథాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.






షాద్‌నగర్: క్యాంప్ ఆఫీసుపై జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శంకర్


ఇబ్రహీంపట్నంలో క్యాంప్ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

ప్రభుత్వ కార్యాయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ


ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి


యాచారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు


శంషాబాద్ మండల పరిషత్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారి

ఆదిభట్ల/షాద్‌నగర్/కొత్తూర్/కొందుర్గు/యాచారం/షాద్‌నగర్ రూరల్/శంషాబాద్/మంచాల/కేశంపేట/షాబాద్/మొయినాబాద్/శంకర్‌పల్లి/శంషాబాద్ రూరల్/రంగారెడ్డి అర్బన్/ఇబ్రహీంపట్నం/ఆమనగల్లు/కడ్తాల్/తలకొండపల్లి/కందుకూరు/మాడ్గుల/చేవెళ్ల, సెప్టెంబరు 17: హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైన సెప్టెంబరు 17ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపరిపాలన దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలు సంస్థల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. 1948లో భారత ప్రభుత్వం పోలీసుచర్యతో హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసి ఇక్కడి ప్రజలకు స్వేచ్ఛా వాయువులు అందించిందన్నారు. నాటి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌బాయి పటేల్‌ను, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమకారులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు లావణ్యాపాండురంగారెడ్డి, అర్చనరాంరెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు. రాష్ట్రంలో దశాబ్దం పాటు కొనసాగిన నియంతృత్వ పాలననుంచి ప్రజలు విముక్తి పొందారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. తన క్యాంప్ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ వెనుకబాటును గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ కుటుంబ పాలనతో విధ్వంసం సృష్టించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, రఘు, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే కార్యాలయం వద్ద ఆర్డీవో వెంకటమాధవరావు, మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జెండాలు ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ సి.వెంకన్న, ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ పార్థసారధి పాల్గొన్నారు. కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో లీనా, ఇన్‌స్పెక్టర్ నర్సింహారావులు కార్యాలయాలపై జాతీయ జెండాలు ఆవిష్కరించారు. కొందుర్గు డిప్యూటీ తహసీల్దార్ రాకేష్‌కుమార్, ఎంపీడీవో అనురాధ, ఎస్సై జె.కృష్ణయ్య, ఎంపీవో లాల య్య, పీహెచ్‌సీ డాక్టర్ అమృతాజోస ఫలు జాతీయ జెండాలు ఎగురవేశారు. యాచారం మండల పరిషత్ ప్రత్యేకాధికారి పద్మజారమణి, తహసీల్దార్ అయ్యప్ప, ఎస్సై సత్యనారాయణ, ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్, పశుసంవర్థక శాఖ అధికారి రేఖ కార్యాలయాలపై జెండాలు ఎగురవేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు 'స్వచ్ఛతా హీ సేవ' అంశంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు.


జిల్లా పరిషత్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ శశాంక

యాచారంలో అధికారులు పద్మజారమణి, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఫరూఖ్‌నగర్ మండల గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. పంచాయతీల వద్ద కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. శంషాబాద్ మండల పరిషత్ సూపరింటెండెంట్ రాజేందర్‌సింగ్, తహసీల్దార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మంచాలలో కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ప్రసాద్‌రావు, ప్యాక్స్ చైర్మన్ హన్మంతరెడ్డి, ఏపీవో వీరాంజనేయులు, ఏపీఎం శోభ, నరేందర్‌రెడ్డి, సత్తయ్య, లింగం పాల్గొన్నారు. కేశంపేట మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ మీర్ ఆజం అలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎస్సై రాజ్‌కుమార్, ఏపీఎం భగవంత్, కొత్తపేట ప్యాక్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, డాక్టర్ నిఖిత, ఏవో శిరీష కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రత్యేకాధికారి రాజారత్నం, రాజకీయ నాయకులు గూడ వీరేశ్, రాఘురాములుగౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. షాబాద్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి, తహసీల్దార్ అన్వర్, ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో శంకర్‌రాథోడ్, 41 గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారు. మొయినాబాద్ మండల గ్రామాల్లో జాతీయ జండాను ఆవిష్కరించారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలను నిర్వహించారు. శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్, తహసీల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. శంషాబాద్ మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బస్‌స్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగురవేశారు. శంకర్‌రెడ్డి, మోహన్‌రావు, హన్మంతు, రమేష్, మురళి, రాజు, సత్తయ్య, మహేష్‌యాదవ్, రఘు, రియాజ్ పాల్గొన్నారు.


జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వద్ద జెండావిష్కరిస్తున్న చైర్మన్ కె.సత్తయ్య

నగరంలోని నాంపల్లిలో గల జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వద్ద డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈవో భాస్కరసుబ్రహ్మణ్యం, జీఎంలు ప్రభాకర్‌రెడ్డి, ఫణీంద్రకుమార్, డీజీఎం సతీష్‌రెడ్డి, ఏజీఎం డి.శ్రీనివాస్, మేనేజర్లు పాల్గొన్నారు. ఖైరతాబాద్‌లోని జడ్పీ కార్యాలయ వద్ద కలెక్టర్ శశాంక జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంపై చైర్ పర్సన్ కప్పరి స్రవంతి జెండావిష్కరణ చేశారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆమనగల్లులో ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్ వసంత, చైర్మన్ రాంపాల్‌నాయక్, ఎస్ఐ వెంకటేశ్, సీఐ ప్రమోద్‌కుమార్, ఎంపీడీవో కుసుమమాధురి, తహసీల్దార్ లలిత, ఏవో శ్రీనివాస్‌గౌడ్, ఏడీఏ ఆదిలక్ష్మి, ప్రభుత్వ వైద్యులు పరిక్షిత్ నరేంద్ర, నాగరాజు, ఎక్సైజ్ సీఐ బద్యనాథ్‌చౌహాన్, ఐసీడీఎస్ సీడీపీవో శాంతిరేఖ, ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్, ఎంఈవో సర్దార్‌నాయక్ వారివారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్, ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఏవో శ్రీలత, సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యనాయక్, గూడూరు భాస్కర్‌రెడ్డి, జహంగీర్ అలీ తదితరులు జెండావిష్కరణలో పాల్గొన్నారు. తలకొండపల్లి మండల పరిషత్ ప్రత్యేకాధికారి ముత్యాలు, ప్యాక్స్ చైర్మన్ కేశవరెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్, తహసీల్దార్ రంగారెడ్డి, ఏవో రేణుకాచక్రవర్తి వారి కార్యాయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఇన్‌చార్జి డీఏవో రాజు, తహసీల్దార్ కె.గోపాల్, ప్రత్యేక అధికారి వెంకట్, ఎండీవో సరిత వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. డీటీ తాజుద్దీన్, ఎంపీవో గీత, సూపరింటెండెంట్ సులోచన, ఏపీవో రవీందర్ పాల్గొన్నారు. మాడ్గుల మండలంలో ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఎంపీడీవో పద్మావతి, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, ఇన్‌చార్జి డీటీ ప్రవీణ్, సీఐ జగదీష్, కస్తూర్బాస్కూల్ ప్రిన్సిపాల్ రేఖ, పంచాయతీ కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు. రాజు, రమేష్, పీఎస్ వరలక్ష్మి, కాశయ్య, పెంటయ్య, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు. చేవెళ్ల మండలంలోని పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేకాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. చేవెళ్లలోని పల్లెప్రకృతి వనంలో ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ కృష్ణయ్య, సీఐలు భూపాల్‌శ్రీధర్, వెంకటేశం, ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్. చేవెళ్ల ప్యాక్స్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి మొక్కలు నాటారు. మూడిమ్యాల్, చేవెళ్ల ప్యాక్స్ చైర్మన్లు ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వీరేందర్‌రెడ్డి జెండాలను ఎగరవేశారు.


కొత్తూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలనలో పాల్గొన చైర్‌పర్సన్ లావణదేవేందర్‌యాదవ్


ఆమనగల్లు పీఏసీఎస్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్


కడ్తాల పోలీస్ స్టేషన్ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ శివప్రసాద్


తలకొండపల్లి పీఏసీఎస్ వద్ద ప్రజాపాలన వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి


శంకర్‌పల్లి మండల పరిషత్ వద్ద


కొందుర్గు: ఉత్తరాసపల్లి గ్రామ పంచాయతీ వద్ద జెండా వందనం

రజాకార్ల అకృత్యాలను తలపించేలా కాంగ్రెస్ పాలన

ఆమనగల్లు, సెప్టెంబరు 17: నిజాం పాలనలోని రజాకారుల అకృత్యాలను తలపించేలా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేశ్, ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యనాయక్ ఆరోపించారు. ప్రజాపాలన పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్ర సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆమనగల్లులో మంగళవారం నిరసన చేపట్టారు. స్థానిక నాయకులతో కలిసి వారు పరిషత్ కార్యాలయం ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆగడాలను అడ్డుకోవాలని పార్టీ శ్రేణులకు వెంకటేశ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు సురమల్ల సుభాష్, దోనాదుల కుమార్, గుత్తి బాలస్వామి, సురేందర్‌రెడ్డి, శ్రీనునాయక్, రమేశ్, భీమయ్య, జోగు వీరయ్య పాల్గొన్నారు.


ఆమనగల్లులో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేస్తున్న గంప వెంకటేశ్, పత్యనాయక్

'నియంతలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి'

కొత్తూర్/ఇబ్రహీంపట్నం/కడ్తాల్, సెప్టెంబరు 17: హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ కొత్తూర్ వైజంక్షన్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలీ రవీందర్, కౌన్సిలర్ నర్సింహాగౌడ్, సోమ్లనాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ, బి.దేవేందర్‌యాదవ్, గోపాల్‌గౌడ్, యాదగిరి, యాదయ్య, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు. బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్‌కుమార్ పాల్గొన్నారు. సచివాలయ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం తెలంగాణ ప్రజలను అవమానపరచడమే అని కడ్తాల్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కంబాల పరమేష్ అన్నారు. కడ్తాల్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి తదితరులున్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 17.09.2024

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిని వాటి యజమాని మహ్మద్ జీషాన్ అహ్మద్, తండ్రి మహ్మద్ నయీమ్, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 8-2-316, ప్లాట్ నెం. 142, బంజారాహిల్స్, హైదరాబాద్ నుండి విలువైన అమ్మక ప్రతిఫలానికి కొనుగోలు చేస్తున్నారు. [illegible] ... షెడ్యూలు: రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, పెద్ద మంగళారం గ్రామం వద్ద గల సర్వే నెం. 336/అ4, విస్తీర్ణం: ఎ. 1-00 గుంటలు మరియు సర్వే నెం. 336/అ5, విస్తీర్ణం: ఎ. 4-20 గుంటలు, మొత్తం: ఎ. 5-20 గుంటలు. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: గ్రామ పంచాయితీ స్వూల్ రోడ్, పశ్చిమం: ఇతరుల భూమి.

సం/- మహ్మద్ ముఖ్తార్ షరీఫ్ (అడ్వకేట్)
చేవెళ్ల గ్రామం & మండలం, రంగారెడ్డి జిల్లా.
సెల్ నం. : 9494297860

బహిరంగ ప్రకటన

తేది:17.09.2024

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిని వాటి యజమాని సయ్యద మెహదీ బాను, భర్త సయ్యద్ యాకుబ్, వృత్తి: గృహిణి, నివాసము ఇంటి నెం. 16-3-935, చంచల్‌గూడ, హైదరాబాద్ నుండి విలువైన అమ్మక ప్రతిఫలానికి కొనుగోలు చేస్తున్నారు. [illegible] ... షెడ్యూలు: రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, సురంగల్ గ్రామం వద్ద గల సర్వే నెం. 55/అ/2/1/1/1/2, విస్తీర్ణం: ఎ. 1-00 గుంటలు. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: 30 ఫీట్ల రోడ్, తూర్పు: సమీర్ అహ్మద్ భూమి, పశ్చిమం: సమీర్ అహ్మద్ భూమి.

సం/- మహ్మద్ ముఖ్తార్ షరీఫ్ (అడ్వకేట్)
చేవెళ్ల గ్రామం & మండలం, రంగారెడ్డి జిల్లా.
సెల్ నం. : 9494297860

WANTED

★ ఒమేగా హాస్పిటల్ నందు వృద్ధులు / పేషెంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 25K. క్వాలిఫికేషన్: ఏ డిగ్రీ. ఫోన్: 8977547749 AJH-002661

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి


ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా మోదీ పాలన


నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా షాబాద్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

షాబాద్, సెప్టెంబరు 17: ప్రపంచదేశాలు భారత్ వైపు చూసేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు పీసరి సతీష్‌రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం షాబాద్‌లో జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందిన మోదీ పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, ఆర్టికల్ 370 లాంటి చారిత్రక నిర్ణయాలతో దేశాన్ని గొప్పగా మలిచారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్, మండల యువమోర్చా ఉపాధ్యాక్షుడు హరికృష్ణ, నవీన్, మల్లేష్, నర్సింహులు, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేశంపేటలోని వివేకానంద విగ్రహం వద్ద కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో బీజే పీ మండలాధ్యక్షుడు రొల్లు రాఘురాములుగౌడ్, కర్రెడ్ల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


తలకొండపల్లి: మోదీ జన్మదిన వేడుకను తలకొండపల్లిలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. బస్టాండ్ కూడలిలో బీజేపీ మండల అధ్యక్షుడు రవిగౌడ్, బీజేవై ఎం నియోజకవర్గ కన్వీనర్ పద్మఅనిల్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ప్రజలకు పంచారు. బీజేపీ జిల్లా, మండల నాయకులు కుమార్, హేమరాజు, పద్మ అనిల్, మహేశ్, శ్రీశైలం, యాదయ్య, కుమార్‌గౌడ్, గణేశ్, బాలకృష్ణ, శ్రీను, భగవంతు పాల్గొన్నారు.


తలకొండపల్లిలో కేక్ కట్‌చేస్తున్న బీజేపీ నాయకులు

ఘనంగా విశ్వకర్మ జయంతి


శంకర్‌పల్లిలో విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న విశ్వకర్మలు

షాబాద్/శంకర్‌పల్లి/షాద్‌నగర్ అర్బన్/ కొత్తూర్/ఆమనగల్లు/చేవెళ్ల, సెప్టెంబరు 17: షాబాద్‌లో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. షాబాద్‌లో మహాంకాళి ఆలయంలో యజ్ఞం, హోమాలు నిర్వహించారు. విశ్వకర్మ భగవానుని చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ విగ్రహానికి పూజలు నిర్వహించారు. విశ్వకర్మల సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌చారి మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. షాద్‌నగర్‌లో విశ్వకర్మ జయంతిని జరుపుకున్నారు. సంఘం షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో శివమారుతి గీత అయ్యప్ప ఆలయం వద్ద ర్యాలీని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఫరూఖ్‌నగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు రథయాత్ర సాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, చెన్నయ్య, విశ్వకర్మ సంఘాల నాయకులు రవి, గోపాల్, మధుసూదనాచారి, కమ్మదనం సుధాకర్, శ్రీనివాసచారి, డిస్కో శ్రీనివాస్, భూపాలచారి, బాలబ్రహ్మచారి, రంగనాథం, రమేష్‌చారి పాల్గొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ, గ్రామాల్లో విశ్వకర్మ జయంతిని జరుపుకున్నారు. ఆలయాల్లో వీరబ్రహ్మేంద్రస్వామి, పలువురు దేవుళ్ల చిత్రపటాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి, ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమాల్లో బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు నాగరాజుచారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, బుచ్చిబాబు, నరసింహాచారి, జగదీష్‌చారి, నరేందర్‌చారి, రాజుచారి, శంకరచారి, మహేష్‌చారి, శ్రీకాంత్‌చారి, రవిచారి, మధుసూదన్‌చారి, లడ్డూచారి పాల్గొన్నారు. ఆమనగల్లులో విశ్వకర్మ జయంతిని స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కాసోజు రాము ఆధ్వర్యంలో నుంచి సాయంత్రం వరకు విశ్వకర్మ యజ్ఞం, పూజలు, హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జగదీశ్వరచారి, రవికిరణ్‌చారి, జగదీశ్వర్, కృష్ణ, రామాచారి, ఆచారి, రామచంద్రయ్య, నగేస్, శంకరాచారి, పాండుచారి, కిరణ్‌చారి, వెంకటేశ్‌చారి, అనిల్‌చారి, చందు, శ్రీను, నిఖిల్, పాండు, శ్రీనివాసాచారి, రామకృష్ణాచారి, బ్రహ్మం, రజిత, సంధ్య, లక్ష్మి, కౌసల్య, సత్యవతి, శ్రీదేవి, గీత, విజయ, మంజుల, చైతన్య, రాజేశ్వరి పాల్గొన్నారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సంఘం అధ్యక్షుడు, కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు, అన్నదానం నిర్వహించారు. మాజీ ఎంపీపీ లలిత, నాయకులు వెం కటయ్య, యాదగిరిచారి, అశోక్, పుల్లయ్య, చంద్రాచారి, శ్రీహరి, శేఖర్, నర్సింహాచారి పాల్గొన్నారు. చేవెళ్లలోని బ్రహ్మగిరి క్షేత్రంలో ఉదయం నుంచి సాయంత్రం గణపతి పూజ, అంకురారోహణం, విశ్వకర్మ పూజ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ప్యాక్స్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు సమతారెడ్డి, పాండురంగారెడ్డి, అనంత్‌రెడ్డి, శివారెడ్డి, సంఘం అధ్యక్షుడు శ్రీనివాసచారి, వి.లింగాచారి, శంభులింగచారి, వి.శ్రీనివాసచారి, ఆనంద్‌చారి, రాఘవేంద్రచారి, వేణుగోపాల్‌చారి, జర్నలిస్టు శ్రీనివాసచారి, లింగాచారి, మాణిక్యంచారి, పూజారి రాఘవేంద్రచారి పాల్గొన్నారు.


ఆమనగల్లులో విశ్వకర్మ జయంతి వేడుక

రాష్ట్ర సాధన ఘనత అమరులదే

(మూడో పేజీ తరువాయి)

యంకే వెళ్లోడి ఐసిఎస్‌ను ముఖ్యమంత్రి(సివిల్ అడ్మినిస్ట్రేటర్)గా కేంద్ర ప్రభుత్వం నియమించి 1952వరకు పరిపాలన కొనసాగినట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా, కొండా వెంకటరంగారెడ్డిని ఉప ముఖ్యమంత్రిగా వీబీ రాజు,ఎం.చెన్నారెడ్డి తదితరులతో మంత్రివర్గం ఏర్పడినట్లు తెలిపారు.

కొందరి కుట్ర ఫలితంగానే..

హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో కలిసినప్పటికీ ఆనాటి కొందరి నాయకుల కుట్రల ఫలితంగా 1953లో మద్రాసు నుండి విడిపోయిందని నరేందర్‌రెడ్డి చెప్పారు. మూడు సంవత్సరాల వరకు కర్నూలు రాజధానిగా చేసుకొని ఉన్న ఆంధ్ర రాష్ట్రంతో తెలంగాణ ప్రాంతాన్ని బలవంతంగా కలపటానికి చేసిన నిర్ణయాన్ని ప్రముఖ తెలంగాణ నాయకులు వ్యతిరేకించినా భాషాప్రయుక్త రాష్ట్రాల పేరుతో 1956లో ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటు చేశారని తెలిపారు. కాలక్రమేణా ఆంధ్ర పాలకుల అన్యాయాలకు వ్యతిరేకంగా తెలంగాణలో 1969లో ప్రారంభమయిన తొలిదశ ఉద్యమంలో సుమారు 350 మంది అసువులు బాసినట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 1969 ఉద్యమానికి ప్రత్యేక ప్రస్థానం ఉందన్నారు.

ఐక్య కార్యాచరణ సమితి చేతిలోకి మలి దశ ఉద్యమం

మలి దశ ఉద్యమం ఐక్య కార్యాచరణ సమితి చేతుల్లోకి వెళ్లడంతో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నట్లు నరేందర్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల పాటు సమ్మె చేశారన్నారు. 2013 జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించిందన్నారు. 2014 ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లు తయారైందని, ఫిబ్రవరి 20 రాజ్యసభ దానికి ఆమోదం తెలిపిందని చెప్పారు. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీనా దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ నూతనంగా అవతరించిందని తెలిపారు.

బైబై గణేశా..

వినాయక ఉత్సవాల్లో భాగంగా మండపాలపై ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలను మంగళవారం నిమజ్జనాలకు తరలించారు. అంతకు ముందు లడ్డూల వేలం పాటలు, అన్నదానం నిర్వహించారు.


చేవెళ్ల రచ్చబండ వినాయక లడ్డూను రూ.16.03లక్షలకు దక్కించుకున్న దేవర సమతావెంకట్‌రెడ్డి దంపతులు


ఆమనగల్లులో..


చేవెళ్ల: మల్కాపూర్‌లో లడ్డూను దక్కించుకున్న బక్కరెడ్డి యాదిరెడ్డి


షాద్‌నగర్ నిమజ్జనోత్సవంలో ఎమ్మెల్యే శంకర్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఇతర నాయకులు


ఇబ్రహీంపట్నంలో కోలాహలం

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మొయినాబాద్, సెప్టెంబరు 17: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బార్గా జిల్లాకు చెందిన దస్తగిరి(50) ముర్తుజగూడలోని ఓ ఫామ్‌హౌస్‌లో వాచ్‌మ్యాన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం అతని స్నేహితుడు జాఫర్‌తో కలిసి మోపెడ్‌పై ముర్తుజగూడ వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వచ్చిన ఓ బైక్ ఢీకొట్టడంతో దస్తగిరికి తీవ్రగాయాలయ్యాయి. అతడిని ఉస్మానియాకు తరలించారు. చికిత్సపొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

ఆమనగల్లు, సెప్టెంబరు 17: కుటుంబ సభ్యులతో ముఠాగా ఏర్పడి కాపర్ వైర్ చోరీకి పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగలను ఆమనగల్లు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసు స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి సీఐ బి.ప్రమోద్‌కుమార్ వివరాలు వెల్లడించారు. గద్వాల జిల్లా ఇటిక్యాలకు చెందిన వజ్రగిరి సత్యరాజు, వజ్రరిగి మధు తమ కుటుంబ సభ్యులతో చోరీలు చేస్తున్నారు. వ్యవసాయ బోరు మోటార్లు ఎత్తుకపోయి కాపర్‌వైరును అమ్ముకునేవారు. అలాగే సోలార్ విద్యుత్ ప్లాంట్లలో కాపర్‌వైరు, సెల్ టవర్ల బ్యాటరీలను అపహరిస్తున్నారు. గత జూలై 19న మేడిగడ్డలోని సోలార్‌ప్లాంట్‌లో రూ.10వేల విలువ చేసే కేబుల్‌చోరీ చేశారు. ఆమనగల్లు సమీపంలోని సేవాలాల్ గుట్ట వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సత్యరాజు, మధులను అదుపులోకి తీసుకొని విచారించారు. మేడిగడ్డ గేటు వద్ద సోలార్ ప్లాంట్ వైర్‌చోరీ, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి, మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్, నారాయణపేట జిల్లా అడ్డాకుల, చిన్నచింతకుంట, మక్తల్‌లో 9చోరీలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు సీఐ తెలిపారు. సత్యరాజు, మధులను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. చోరీ కేసు నిందితులను అరెస్ట్ చేసిన ఎస్‌ఐలు వెంకటేశ్, శ్రీకాంత్, సిబ్బంది శివకుమార్, రఘు, జాషువాలను సీఐ అభినందించారు.

గంజాయి తాగుతున్న వ్యక్తి అరెస్ట్

కడ్తాల్, సెప్టెంబరు 17 : ముద్విన్‌లో గంజాయి సేవిస్తున్న ఓ యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం కడ్తాల పోలీస్ స్టేషన్‌లో సీఐ శివప్రసాదవ్ విలేకరులకు వివరాలను వెల్లడించారు. ముద్విన్‌కు చెందిన మహ్మద్ అబ్బాస్(23)హైదరాబాద్‌లో పేయింటర్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్ ధూల్‌పేటలో గంజాయి కొని అబ్బాస్, హైదరాబాద్‌లో ఉండే ఆమనగల్లుకు చెందిన పవన్‌లు ముద్విన్‌కు వచ్చి గంజాయి సేవించేవారు. అలాగే గ్రామంలోని కొందరికి సరఫరా చేస్తున్నారు. సోమవారం ముద్విన్ జడ్పీ పాఠశాల సమీపంలో అబ్బాస్ గంజాయి తాగుతున్నాడని పోలీసులకు సమాచారం అందింది. ఎస్‌ఐ వరప్రసాద్, సిబ్బందితో చేరుకొని అబ్బాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 27గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మంగళవారం అబ్బాస్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. పవన్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. గంజాయి నిందితుడిని అరెస్ట్ చేసిన ఎస్‌ఐ వరప్రసాద్, సిబ్బంది రామకోటి, రాజశేఖర్, శ్యాంసన్‌లను ఈ సందర్భంగా సీఐ అభినందించారు.

బెల్టు షాపులో మద్యం స్వాధీనం

చౌదరిగూడ, సెప్టెంబరు 17: తుమ్మలపల్లిలో అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై విజయ్ తెలిపారు. గ్రామానికి చెందిన తాడిశెట్టి సంతోష్‌కుమార్ కిరాణం దుకాణంలో మద్యం అమ్ముతున్నాడన్నారు. దుకాణాన్ని తనిఖీ చేయగా, 48ఐబీ క్వార్టర్లు, 24కేఎఫ్ బీర్లు దొరికాయన్నారు. మద్యాన్ని సీజ్ చేసి, సంతోష్‌కుమార్‌పై కేసు నమోదు చేశామని, సీజ్ చేసిన మద్యం విలువ 9,504 ఎస్సై తెలిపారు.

కబ్జాకు యత్నించిన ఏడుగురిపై కేసు

శంషాబాద్ రూరల్, సెప్టెంబరు 17: భూ కబ్జాకు యత్నించిన ఏడుగురిపై కేసు నమోదైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మదన్‌పల్లిలో సర్వే నం:50/69లో శంషాబాద్‌కు చెందిన మైలారం సులోచన 2019లో అమూల్య వద్ద 2ఎకరాల భూమి కొంది. పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏవీ చైతన్యకిరణ్, ప్రవీణ్‌కుమార్, అతడి అనుచరులు ఆనంద్‌కుమార్, మంచర్ల హరికృష్ణ, రాచమల్ల రమేష్, పెద్దగుండు రాజేందర్, పాల్మాకుల అశోక్ మరి కొందరు సోమవారం రాత్రి సులోచన భూమికి ప్రీ కాస్ట్ వాల్ నిర్మించారు. సులోచన అక్కడికి వెళ్లి చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భూ కబ్జా కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. కబ్జాకు యత్నించిన వారిని త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు.